# స్వర్గధామం

స్వర్గం మూడురకాలు. యజ్ఞం చేసి స్వర్గం చేరినవారికి రంభ స్వాధీనవమౌతుంది, రణరంగంలో హోరాహోరిబోరాడి యుద్ధభూమిమీదే పోతే వీరస్వర్గం చేరుతారు. మంచిపనులూ, గోదానహిరణ్యధాన అన్నదాతలు స్వర్గం చేరుతారు.

రంభారావణ సంవాదమని ఒకగొప్పకవి కవనం అల్లాడు రావణునికి అందమైన ఆడదాన్ని వడేసి పట్టటం అలవాటు. అలా రంభను పట్టగానే రంభ, మామయ్యా! నేనునీకు కోడల్ని అవుతాను. వదిలేయ్, అన్నదిట, యెలాకోడలైందంటే, కుబేరుడూ రావణుడు వరసకు అన్నదమ్ములు, కుబేరుని కొడుకు నలకూబరుడు. నలకూబరుడూ గొప్ప అందగాడు రంభా నలకూబరులు అవ్వర్న ఆలాగా తమ్ముని కోడలన్నమాట రంభ మాటలకు రావణుడు పెద్దగా నవ్వి. యెట్లెట్లా? కోడలువా? ఓహోహో! అని బావయు మరిడియు బవరానచచ్చినా! వడతి వారేమగుదురు నీకూ? తండ్రితనయుడూ జన్నంబు చేసినా. తరుణివారేమగుదురు సీకూ అని టీజ్ చేస్తూ హర్వామర్ వెల్లడించాడు.

ఇక్కడ జీవిత సంగ్రామంలో, మర్యాదలకోసం ఆధిక్యత కోసంహోరాహోరిబోరాడి వీరస్వర్గం అలంకరించారు మనవాళ్ళు

ఇక్కడ, వంటా వార్పూ, ఆకలీనిద్రా, యింటి పనుల బాధలేదు. కావల్సినంతటైమ్. స్వేచ్ఛ. మబ్బులలో విహరిస్తుంటే స్వర్గమెంతహాయి నిస్తుందో అనుకుంటూ వెళ్తున్నదో అమ్మాయి.

తడిబట్టా నడ్డిన చెయ్యా, ధవుడు లేదని చెప్పేవేషం, వయసుమళ్ళినస్త్రీ. ఆ అమ్మాయిని గుర్తుపట్టింది,

ఇదిక్కడి కెలారాగలిగిందీ? ఇక్కడా అనాచారమేనా? నేనెంతో నిష్ఠగా పొద్దూకులూ మడితోనే వుండి వైదికమతావలంబినైతే యిక్కడికి రాగలిగాను అని విడ్డూరపడింది.

ఇక్కడికీ రాగలిగి దిదీ? దీని తాత తప్పతాగి ఒళ్లు తెలియని స్థితిలో కట్టుకున్నస్త్రీని చంపితే, మనవాడని వాడిని కాపాడి, అందరికులం నాకులంతో పాటు నిలిపాను ఉదారబుద్ధి తప్పితే ద్రోహబుద్ధి లేదునాకు. స్వర్గాధిపతితో చెప్పి దీన్నైనా తరిమేయించాలి, నేనొచ్చినచోటికే వస్తుందిగా? దీనికెన్నిగుండెలు? నాకెంత అవమానం నాకు తాగుడు దుర్వ్యసనంలేదు. ఏకపత్నీ వ్రతం పట్టాను ఇక్కడ గూడా యిది నాబంధువనని చాటుకుంటుందా? సంఘాన్ని ధిక్కరించినది సిగ్గువిడిచేసినదీ నాకు బంధువేమిటి? నాకొడుకును పెడమార్గ్స్ చేసింది. స్వర్గాధిపతినీ చేయగలదేమో! వైకుంఠుండు దీని పక్షమేమో నేనేపోతామరో వేపు అనిగొణుక్కుంటూ మబ్బుల చాటుకి నడిచిపోయాడా వృద్ధుడు.

మరొకాయన మాంచివలమూ పొడుగూ, జులపాలూ ఖకాసురదిపొట్టా ఘటోత్కచుడి రూపం, అన్ని వేపులాచూస్తూ నడుస్తున్నాడు మొదటి అమ్మాయికంటబడింది ఇదెట్లారాగలిగిందిక్కడికీ? వింతే దీన్నేదో అదృశ్యశక్తి కాపాడుతూవుండి వుండాలి. దీని మీద నేనెంతదుష్ప్రచారం చేసినా దీని జీవితానికెంత ద్రోహం చేసినా, యెన్నికూకి పలుకుల లేఖలు వ్రాసినా

తిట్లూ శాపనార్థాలూ పెట్టినా, చెక్కు చెదరకపోగా, నేనున్న చోటికే రాగలిగింది దీన్ని యెకాకిసే, దిక్కులేనిదాన్ని చేయ దలచినదంతా వ్యర్థమైంది. అనుకుంటూ మరోవేపువెళ్లాడు, అది తనను గమనిచిందాలేదా అని పక్కచూపులు చూశాడు,

ఇంకొకస్త్రీ, ముసుగు దిద్దుకుంటూ, ముక్కు పీక్కుంటూ, పమిడి దులిపి యెడవవేపువేసుకుంటూ, యిక్కడెవరన్నా తన వాగ్ధాటికీ మోసపోతారా లేదా అని చూస్తూవెళ్లింది.

మరొక యువ్వనుడు వస్తున్నాడు. మాతాపితృభ్యాం నమః అనుకుంటూ, బిళ్ళగోచీదిద్దుటున్నాడు విభూతిరేఖలు చెరగలేదుగదా అనిచూసుకుంటూ, ఆసేతుహిమాచలం (ఆర్యావర్తంనించి బ్రహ్మవర్తం వరకు పాదయాత్ర చేయుచున్నాను. అనే అట్టవీపుమీద చంకలో అధర్వణ వేదప్రతులు అందిరికీ కనవడట్టా జంధ్యం రెండోవేపు అంగోస్త్రం అన్నివేపులాచూశాడు మరిచిపోకుండా అందరికీ అపరకర్మలు చేశానే యధావిధిగా మావాళ్లంతా యిక్కడికిరావాలే ఒక్కరూ కనపడరేం? యెటన్నా వెళ్లారేమో. ఇక్కడా ధనార్జన చేస్తున్నారేమో యెవర్నీ వదలేదిలేదు యెలా తప్పించుకుంటారో చూస్తా స్వర్గమయేదీ నరకమయేదీ నాకేం భయంలేదు. కూచుని తినటమెట్లా అనేదే నాధ్యేయం అదే స్వర్గం అంటూ నడిచిపోయాడు.

ఇలారకరకాల మానవులు స్వర్గంలో స్వేచ్ఛగా తిరగ సాగారు స్వర్గాధిపతి ఇంద్రి, దర్బార్ ముగియగానే. రౌండ్లు తిరగటానికివచ్చాడు నిమిషులలో గూడా అప్సరలున్నారని దేవముని నవ్వుతూ చెప్తాడు నిమిషులహావభావ విలాసాలింకా

ఆహ్లాదకరంగా వుంటాయట నలకూబర, జయంత, కందర్పుని మించిన అందగాళ్లున్నారంటాడు ముని అర్జునుని చూసి రంభ మోహపడి దిగాదా అవ్రివరుని చూసి వరూధిని మీదపడింది గాదా అని ముని నవ్వుతాడు. పరపురుషుడు అని సందేహించిందా అనే హాస్యపుమాటలు గుర్తువచ్చి నవ్వుకున్నాడు,

మబ్బులలో విహరిస్తున్న ఒకమ్మాయి. ప్రేమా మహిమనున్ తెలియగన్ తరమౌనా? అని పాడుతూ నవ్వుతూ యెదురొచ్చింది, ఇంద్రునికి, నవ్వెందుకూ? నిజమేగదా" అన్నాడు నిలబడి. ఁవరాజికీ నవ్వాలని వుంటుంది.

మొదటేమో, నావెంటబడితిరుగుతూ, దానికి ప్రేమ అనే రంగు పులిమి చూపాడు పెద్దమనిషి చదువుకోవాలన్నాను, చదివిస్తానని ఆశపెట్టాడు పెద్దమనిషి మీలో పెళ్లిబాధలేదు మిలార్డ్! మాకదోబాధ అదికాకపోతే పెలీ, అదే గుర్తు చేస్తే దానికే దోరంగుపూసి చూపాడు గుర్తులేదు. ఆఁ! గుర్తొచ్చింది పెళ్లిచేసుకుంటే చదువాగిపోతుందన్నాడా ధూర్తుడు సరేపో నిమ్మని సరిపెట్టుకుంటే, నన్ను తప్పుగా అర్థం చేసుకున్నాడా వజనుడు భ్రూణహత్యలకు ఒడిగడుతూ పెద్దచదువు చదువుతాననుకున్నాడా పెద్దమనిషి అదంతా తారుమారైంది చివరికి చావుకబురు చల్లగా చెప్పాడు.

పోనీ తప్పుచేశానని, నామంచితనం చూపిద్దామని నిన్న యేలుకున్నాను, నువ్వూ నీవాళ్లూ మావాళ్ళ నాశ్రయించుకుని వుండి, వారిని మెప్పిస్తూవుంటే, నీకే మేలు జరుగుతుంది, అన్నాడా ప్రేమికుడు! ఆహా! అదంతా ప్రేమమహిమ! అని జీవిత

మంతా గుర్తువచ్చి నవ్వు వస్తుంది మిలార్డ్? తల్లీ అదే స్టైలని ప్రపంచ తీరు తెన్నులు అర్థమై మీస్వర్గం చేరగలిగాను. అని నవ్వుతూ వెళ్ళిపోయిందా అమ్మాయి.

అటే చూస్తున్నాడు యింద్రుడు రంభవచ్చి భుజం తట్టింది, ఇటుతిరిగి చూశాడు దేవరాజు.

యేమిటంతసేపు చూస్తున్నారు దేవేంద్రా! అంత బావుందా ఆమానవకాంత! అన్నదినవ్వుతూ. ఇంద్రుడూ నవ్వాడు మీదనించి రంభచెయ్యి తీసేశాడు. కాంతగాదు రంభా! భావగర్భితంగా చెప్పిన మాటలు బావున్నాయి నువ్వలాకాచి వడపోసినట్లు మాటడగలవా? అని తనదోవన వెళ్లిపోయాడు.

కొద్దిదూరం వెళ్లాడో లేదో యింద్రునకు మరోజీవు డెదురొచ్చాడు. మన్మధుడేమోనని భ్రమగలిగింది యింద్రునికి. చెరకువిల్లూ లేదు పూవిల్లుడూ గాదుగానీ సమ్మోహనాస్త్రం వంటి నవ్వు విసురుతున్నాడు చేతులో వజ్రాయుధమున్నంత ధీమాగా నడిచివస్తున్నాడు దేవరాజుని చూసి ఆగిపోయాడు.

నీకు నా ఆభరణాలు పెట్టి, నా మేకప్‌చేస్తే అచ్చం నావల్లే నే వుంటావు. నాసీటుమీద కూచోవచ్చు అప్సరోవనితలు నాట్యమాడతారు చూడచ్చు అన్నాడు యింద్రుడు,

నాకు నీ సీటెందుకూ? మేకప్ యెందుకూ? ఇప్పుడే నాచుట్టూ డాన్సుచేసే అప్సరలను తప్పించుకు తిరగలేక వారినివదిలించుకోలేక సతమతమౌతున్నాను బ్యూటీ అండ్ బ్రెయిన్ ఒకచోట

వుండవు. బ్యూటీకి వానిటీ వుంటుంది యెప్పుడు యవ్వనం వచ్చిందో, దానికి తోడు అందం గూడా కలిసివచ్చిందో, యింకో ఆపదలాగా మంచిసంపాదనా అతుక్కున్నదో, అప్పుడు అప్సరలంతా తేలి నీచుట్టూ పరి[భమిస్తారు నన్ను చేసుకో నన్ను చేసుకో అని పాటా ఆటా. ఒకత్తెకూ బుర్రవుండదు, అనిమరో సారి అస్త్రం విసిరాడు.

పోనీ బుర్రవున్న దాన్నే పట్టుకోకపోయినా?

అదే నేచేసిన పొరపాటు. మంచి [బెయిన్ వున్నదని పట్టుకోబోతే, పెళ్లి. పెళ్లి అని పాటమొదలెట్టింది అదంటూ ఒకటి జరగంగానే, నిన్ను అడ్డం పెట్టుకుని మీవాళ్లంతా మాయింటి మీద బడితింటూ చివరికి ఆస్తంతా లాగేస్తారు అనుజోక్‌విసిరాను నవ్విందిగానీ, ముద్దులు గుడిబందిగానీ కోపం మనసులోదాచి నిర్భయంగా పిల్లల్నిగని అక్కడ పెట్టింది వాళ్ళందర్నీ చదివించి గొప్పవాళ్ళను చేసేప్పటికి చచ్చాను ఇక్కడికివచ్చాను దేవేంద్రా! మీవనేబావున్నది. యెవర్నీ చదివించక్కర్లేదు. ఓవేళపొరపాటున పిల్లపుట్టినా, పిల్లగాడుపుట్టినా, యే ఆశ్రమం దగ్గరకాలిబాటపక్కగా వదిలేసిపోవచ్చు లేదా తల్లి దగ్గరేపెరిగి గొప్పవాడౌతాడు అని నవ్వుతున్నాడు. వూగిపోతున్నాడు. మేనక అటుగావచ్చి మన్మధుని చెవి పట్టుకున్నది, ఇంద్రుడు దకాపకనవ్వుతున్నాడు.

మేనక మన్మధుని చెవిమెలిపెడుతూ అన్నది.

యేయ్, మాటలుతిన్నగారానీ: నీనవ్వూ నువ్వూ నీవు చేసిన వంచనముందు నేను చేసిన పని బలాదూర్! డబ్బున్న

దాన్ని అందమున్న మున్న దాన్ని పడితేసీ ఆటలు సాగవనీ, వాళ్ళవాళ్లు నీచేతమూడు చెరుపులనీళ్లు తాగిస్తారని, అది నీ అంతు చూస్తుందని, జాగర్తగా దబ్బులేనివాన్ని, కులమింటి కోతి అని నవ్వుతూ వట్టావు దాని పిల్లల్ని నీచిత్తమొచ్చినట్లు పెంచాలని, దాన్ని పోనివ్వలేదు స్వేచ్ఛయివ్వలేదు నీవనుకున్నట్లు అన్నీ జరిగాక దాన్ని పర్మనెంట్‌గా నీవాళ్లకుదాసిగా పెట్టాలని మరో పథకం వేశావు, ఇక్కడపాషన్స్ లేవు గనక డాన్సర్‌గామిగిలి పోతుందని, భూలోకంలో అయితే నీవంటి వాడు పట్టకపోతాడా పేరు తెచ్చుకోకపోతుందా అని ఆలోచించి వదిలివచ్చాను. దేవదానవ యుద్ధంలో పాల్గొనబోతున్నాననే మిషతో వచ్చి పట్టాడుగా మతిమరుపు మానవుడు జాగర్త! ఇక్కడ నీకు బుద్ధిచెప్పగల దేవకాంతలున్నారు. అని చెవి వదిలింది.

రా దేవేంద్రా! అని దేవరాజును లాక్కుపోయింది ఇంద్రుడు పోతూపోతూ వెనక్కు చూస్తే మబ్బులతో ఆడుతున్న మన్మధుడు యిహిహీ! అని నవ్వుతున్నాడు.

తడిబట్టకట్టి నడ్డిన చెయ్యిపెట్టుకుని స్వర్గధామంతిరిగి వచ్చిన వృద్ధమాతకి స్వర్గధామం నచ్చలేదు, తాకవోకు తాకవోకు! అనిబట్టదగ్గరకి తీసుకుంటూ చేతితో వారిస్తూ దూరంగా పోదామంటే తాకవచ్చేవారు లేరు ఆకలీ నిద్ర వేధించవుగనక కళ్లార్పుతూ చూస్తూ కూచోవాల్సివస్తున్నది. తమ గుర్తించి అమ్మాయి అలాగే పాటపాడుకుంటూ తిరుగుతుంది తప్పితే, తనను నిర్లక్ష్యంగా చూసి వెళ్లిపోతూ కంటబడుతుంది, ఓసారి దాని కడ్డంపోయి, గుట్టులాగి. దానిదే తప్పనీ తనకొడుకు

ఆహితాగ్నుల బిడ్డ అవినీతిగా ప్రవర్తించివుండడనీ దబాయిద్దామనుకుంటే తప్పించుకు పోతూ, నీమనస్సులో యేమున్నదో నాకు తెలుసులే అన్నట్టు నవ్వుతుంది. పోనీ నేను నిర్దోషిని యేపాపమెరుగను. అందామంటే, అది అనిమిషులల్లే కళ్లునిలేసి చూస్తుంది.

వెళ్లిపోవాలని వున్నది, భూలోకమేలంవున్నది. అక్కడ పొద్దుపోయేందుకు తమగోడు చెప్పుకున్నవారికి తవ అమూల్యమైన సలహాలివ్వచ్చు, ఇక్కడ పోయేందుకు పొద్దేలేదసలు.

ఆమెపరిస్థితి అండర్ ట్రయల్లాగా వున్నది. ఈశిక్ష యెన్నాళ్లో తేలియదు. అదసలు శిక్షగాదువైభవం అంటున్నారు. పెళ్లిపోవాలనే కోర్కెబలీయమైంది వృద్ధురాలికి. అగ్గి పెట్టుకున్నది ఇక్కడెవరూ తడిబట్టతో తిరిగేవాళ్లులేరు సరిగదా, అసలు బట్ట అంటూ వున్నదా అనిపిస్తున్నది. ధగధగలాడుతూ వళ్లంతా కప్పిన విలువైన ఆభరణాలు కట్టబడతాయి.

వేచివుండగా, స్వర్గాధిపతి తాఖీదువంపాడు ఇవాళ దర్బారులో అందరూ తమతమ సంశయాలు తీర్చుకోవచ్చు. పుణ్యం ఖర్చయిపోయిన వారువంపివేయబడుదురు. తాఖీదు తెచ్చినవాడు, కిరీటం, బాజుబందులు, మెడలోహారం దానికి పతకం, పట్టుధోవతి, చేతులకి కంకణాలు వేళ్ళకు అంగుళీయకాలు, పాదాలకు గజ్జెలు మువ్వలు ఘల్లుమనగా నవ్వేచదివి వినిపించాడు నవ్వుతూ అడిగాడు.

ఈతడిబట్టతోనే వస్తారా అత్తగారూ? దేవేంద్రుని సభలోనూ మైలబడతారూ? నాకు తెలియకడుగుతున్నానలెండి

సభలోఅంతా పుణ్యాత్ములే మైలయెక్కడిదీ? మీకొక్కవాలంటే మేలిమి వట్టుధోవతి తెల్లనిది తెచ్చిస్తాం మామిడంచు వుంటుంది

డిప్పల టి కళ్లుపైకెత్తిచూసి ది అత్తగారు బుద్ధమూతి పెట్టి ఋజ్జిలాగా మాట్లాడింది.

నువే తెచ్చిస్తావా ధోవతీ, ఇక్కడ చాటూ మాటూ లేదు గోడెలూ గొబ్బెలూలేవే? యెక్కడ మార్చుకోవాలీ? అబ్బెబ్బే అత్తగారు! మేమూ నాగరకులమే దేవతా స్త్రీ తెచ్చిస్తుంది. అంతేగాక దట్టమైన చెట్లతో నిండివున్న నందనవనంలోకి మిమ్ము తోడ్కొని పోతుంది. అక్కడ గోడలవంటి చెట్లున్నాయి

చాలా దూరమా? నేనునడవలేను ఒకకాలు పడిపోయింది వడుం విరిగింది. అన్నది జాలిగా దయతో అన్నాడు. అబ్బే! అంతబాధలేదు. అత్తగారూ! మబ్బు మీద వెళ్ళిపోతారు, కుషస్ కుర్చీలాగా వుంటుంది ఇంద్ర దర్బారులోగూడా మీకు స్పెషల్ పీఠం శుచి అయినది రిజర్వ్ చేయించారు అని నవ్వి వెళ్లిపోయాడు.

ఇంద్ర సభచాలా పెద్ది. కలకలలాడుతున్నది, సీట్లన్నీ, నిండిపోయాయి, రకరకాలవారున్నారు.

ఇద్దరు దేవతాస్త్రీలు తోపుడుబండిలాగా వున్న మబ్బుమీద అత్తగార్ని తెచ్చి, ఆమెపీఠంమీదుంచి, బండితో సహా అదృశ్య మైనారు. అత్తగారుకా తోపుడు బండీ ముచ్చటగొలిపింది, ఇంద్రుడడిస్తే భూలోకానికి తీసికెళ్లాలి అనుకున్నది,

స్వర్గాధిపతి లేచి చెప్పాడు.

పుణ్యం చేసుకున్న వారిక్కడికి వచ్చి అది అయిపోగానే వెళ్లిపోతారు అమెరికానించి విజిటర్సును వంపివేసే కాగితాలున్నట్లు, యిక్కడ భూర్జర పత్రాలూ తాళపత్రాలూ వుంటాయి, వాటిని చూచేవారు, మిమ్మల్ని భూలోకానికి తోలేసే డేట్ చెప్పేస్తారు మేమేగెంటేస్తాము ఇక్కడ ఎక్స్టెన్షన్ పద్ధతి లేదు కనక ఇదిక్కెడికెలా వచ్చింది? వీడెట్లావచ్చాడూ యిక్కడికీ అనే ప్రశ్నే లే ఇతరసందుదేహాలు తీర్చుకోవచ్చు అక్కసుప్తీర్చుకోటానికి వివాదం జరుపుకోవచ్చు త్వం శుంఠా! త్వం శుంఠా! అనుకోవచ్చు ఓపికుంటే శిఖపట్లగోత్రం వరకూవెళ్ళచ్చు యెవరూ కలగజేసుకోరు అంతా ప్రేక్షకులల్లే వుండిపోతారు మీకు ఓపికపన్నగిల్లాక మీరేవిడిపోవచ్చు మీదికర్మభూమి కనక మళ్లాపుణ్యంచేసుకుని రావచ్చు వాస్తూపోతూ వుండచ్చు అని నవ్వుదాచుకుంటూ ముక్కునలుపుకుని కూచున్నాడు.

ఒక కింపురుషుడు "లేడీస్ఫస్ట్"! అని అనౌన్సుచేశాడు,

పీఠానికి నిండివున్న అత్తగారు. హోందాగాచూసింది, లేవలేదుగనక తనక బంధహస్తం జాపి, లేచిరమ్మని పాటపాడే అమ్మాయినిపి, వేలితోపిలిచింది.

ఆ అమ్మాయి యింద్రునివంక చూసింది.

పో యేమడుగుతుందో విందాం అన్నట్టు తలూపాడు యింద్రుడు.

కాని మిలార్డ్, నామీద అధికారం లేదామెకి నిగ్గదీసే అధికారం అసలే లేదు. అని సంజ్ఞలు చేసింది.

అవును కాని అమెవయసును గౌరవిద్దాం. అన్నాడింద్రుడు. అమ్మాయి లేచి నిలబడింది.

దర్పంగా చూస్తూ అడిగింది అత్తగారు,

తప్పుచేశావనుకో నాతో చెప్పచ్చుగా నాకాళ్లమీదబడి తప్పుచేశాను అని లెంపలేసుకుంటే, నిన్ను సంఘంలో కలిసే, మార్గం గౌరవందక్కేమార్గం చూసేదాన్ని. అదివదిలేద్దాం. క్షమించాను నాది పెద్దమనసు, నేనావూసేయేత్తను, వచ్చేయ మంటే మూర్ఖించి గౌరవప్రతిష్ఠలు సంపాయించావా?

మీరూవాలా అంధకారంలో వున్నారు మీహర్దనడిగి కళ్లకు జ్ఞానాంజనం పెట్టుకోండి కలరూపు తెలిసిపోతుంది మొదటి సంగతి నేను తప్పుచేయలేదు.

అనేకలాభాలు చూసుకుని నీ హీరో పుత్రుడు అనేక అబద్దాలు తట్టతో తెచ్చాడు. మొదటిది, తాను బ్రహ్మచర్యం వదలటానికి, గృహస్తుకావటానికీ చేసుకోవాల్సిన తంతుకీ తన తల్లికీ తనకూ యేమీ సంబంధం వుండదుట అలా తల్లీ తన యుడూ ఒడంబడిక చేసు కున్నారుట రెండోది అప్సరలూ, ధనదుని కూతుళ్లూ మీదబడినా, బెడ్‌రూమ్‌కు ఆహ్వానించినా నిరసించి తృణీకరించాడట అదినాకళ్లమీదికి జారిన టోపి, తప్పుయేదీ? ఆశాపాశము తాకడుస్ నిడుపువున్నట్టు ఆశ అనే తాడుచే కట్టివేయబడ్డాను. సిరిరామోకాలొడ్డరా దాని అపరూప సంబంధం పెట్టుకుంటే, నీకు కన్నెర్ర అయింది, నీవంతకు ముందే నిర్ణయించిన సంబంధంచేసుకోవాలని అన్నావుట నాతో సంబంధం మంటూ జరిగితే కృష్ణలోపడతానని బెదిరించావుట నీసుపుత్రుడు నాతో అమాటంటే కృష్ణలో నీళ్లులేవు యెండింది రహస్యంగానన్నా జరుపుకుందాము అంటే, ముసలి ప్రాణాని కెన్ని నీళ్లుగావాలి హత్యాపాతకం చుట్టుకుంటుంది రహస్యం

దాగదు నిజం పైకి తెలుతుంది వద్దు అని వెల వెలపోయాడు హీరో అని చేతులు కలిపి గుండెల మీదుంచుకుని నవ్వింది అమ్మాయి,

కాలచక్రం యెదురు తిరిగాక, నీ సామ్రాజ్యస్తం భాలు కదిలిపోతున్నాయని గుర్తించి, రాజకీయవేత్తలాగా పొత్తు పెట్టుకోవాలనీ, నూర్జహాన్‌బేగంలాగా నువే మరికొన్నాళ్లు సామ్రాజ్యమేలాలనీ క్షమించాను రమ్మన్నావు నీశిథిల సామ్రాజ్యం నువేయేలుకో తప్పుపట్టింది నువే క్షమించాననేది నువే పీఠాధిపతివా? చెప్పుకింద తేలులాగావుండడానికి శాస్త్రం వాడు భ్రూణహత్యకుప్రోత్సాహమిస్తే నువ్వు దాస్యానికి కావాలా చాకిరీ చేయటానికి తంతు అవసరమా? ఆహ్వానిస్తున్నావు ఇద్దరూ యిద్దరే,

అహాహా! అంటూ నవ్వుతూ నిలడింది.

అందరూ నవ్వుతూ వృద్ధమాతనుచూస్తుంటే అప్సరలు జాలిచెంది బండితెచ్చారు అందులోకూచో బడుతుంటే వృద్ధురాలన్నది,

భూలోకమే బాగున్నది. రాగద్వేషాలవల్ల పొద్దుపోతుంది ఈబండినాకునచ్చింది నాకిస్తే నేనే నెట్టుకుంటూపోగలను, కుదుపులేదు అని ఆశగా యింద్రుని వంకచూసింది. అలాగే అంటూ యింద్రుడు చెయ్యూపాడు. బండీ వృద్ధా అదృశ్యమైనారు.

డాబూదర్పం, పలమూపొడుగూ వున్నవాడు ముందుకొచ్చాడు ఇంద్రుడు కళ్లెత్తాడు.

బుల్లెట్ ప్రూఫ్, వాటర్ ప్రూఫ్, ఫైర్ ప్రూఫ్‌వున్నట్టు, ఆపాట పాటపాడే అమ్మాయికి యేహానియెందుక జరగలేదు, వింతగలిగింది యెవరు రక్షించారో తెలుసుకోవాలని వచ్చాను అన్నాడు.

అందులో వింత యేమీలేదు అందరినీ రక్షించేవాడు, జగద్రక్షకుడు ప్రహ్లాదునికే హాని జరగకుండా రక్షించాడ గదా ఆయన కదేపని వింతపడాల్సిందేమునగా నిపితార్జితం అరవైయెకరాలమాగాని మిరపతోటా అరటితోటా పశుసంపదా యేమైనాయి? యేమి చేశావూ బాగా అధ్యయనంచేశావే, శరీరదార్ఢ్యమున్నది ఆవియెలా చేయిజారినాయి. నీఒక్కగానొక్క కొడుకు, శవాలను మోయాల్సి వచ్చిందేమి? నీవుచేసిన వరోపకారం నీ కొడుకును కాపాడలేదా? ఆవన్నతికి తేలేకపోయాయా? నీవు ఒకరికి వుపకారం చేస్తే దైవము నీకుపకారము చేయును. సామెతవిన్నావే. యేమిచేశావో గుర్తుచేసుకో పుణ్యం అయిపోయింది అన్నాడు స్వర్గాధిపతి.

మబ్బులు దూదిపింజలు లాగా కదిలిపోగా గభీమని భూమివేపు జారసాగాడు వింతపడినవాడు,

ముక్కు పీక్కుంటూ, ముసుగుసవిరించుకుంటూ పమిట యెడం వేపు వేసుకునే స్త్రీవచ్చింది.

ఆపాడపాడేదానికి కృతజ్ఞతలేదు నేనుగదా మన్మధుని కౌగిట్లోకి పోనిచ్చిందీ. నేను అడ్డుపడితే వెళ్లగలదా? వాడు రాగలడా. చదువుకుని గొప్పసంపాదన పరురాలౌతుందనుకుంటే దగావేసింది. అని ముక్కునలుపుకుంటున్నది ఆమెచూడలేదు గానీ వెనకనించి మాతాపితృభ్యాంనమః అనే విభూతిరేఖ

లున్నవాడు వచ్చాడు యెడమ చేతిలో అధర్వణ వెద ప్రతి కుడి చేయి ఆడిస్తూవుంటాడు.

ఈమె నైజం నీకు తెలుసా దేవరాజా! పిల్లలు అజ్ఞానవల్లో ఆశకులోనైయో తప్పులు చేస్తుంటే చూస్తూ కూచుంటుంది. తర వాత వారిని గుప్పెట్లో పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేస్తుంది బ్లాక్ మెయిలర్, ఆర్ నెవర్ శాటిస్‌ఫైడ్ లాపాయింట్ యెత్తుతుంది నన్నూ అంతే ఇల్లో అడుగుపెట్టుతుండగానే, యివాళ ఆర్జించి నదంతా యిచ్చెయి అనేది ఆడబ్బుయేమి చేసేదో యింకప్ప యికే జరిపావా దేవరాజా! డబ్బు యిబ్బందులలోవున్నవారిని వదిసిపట్టి వడ్డీకి అప్పుయిస్తుంది, వాళ్లూ యీమెగుప్పిట్లో యిరు క్కుంటారు. నేను యివ్వకపోతే దాచుకుంటున్నావనుకుని, నేనుగదా వ్యాపారంపెట్టుకోమని పెట్టుబడికి డబ్బుయిచ్చింది. దాని మీదనాబడి యిచ్చేయాల్సిందే. అన్నాడి ఇక్కడికెలా రాగలిగిందీ అంటే దేవరాజా! నేనీమెకి యధావిగా, శాస్త్రీ యంగా, యేలోపం లేకుండా మంత్రపూర్వకంగా, నేను వేదాలువల్లెవేస్తూ దహనక్రియ జరిపాను అంటే మాతృయజ్ఞం చేసి అన్నిరకాలదాన ధర్మాలు చేశాను, అపరకర్మలు పద్దా లుగు రోజులు చేశాను డబ్బురాలకపోతే దేవరాజా నిన్నూ దులిపివేయుగలదు, అని వికటంగా నవ్వాడు విభూతి రేఖల వాడు.

ఇక్కడ డబ్బు లేదుగదా రాల్చటానికి అని దేవరాజు నవ్వాడు.

ఇక్కడ లేకపోతైనేం భూమిమీద నీపేరరాలుంది ఇంద్ర యాగం అని చెస్తారు అదినేనే కండక్ట్‌చేసే అధికారమివ్వమం

టుంది సరిగ్గా అలాగే ఆపాటపాడే అమ్మాయినీ విడికచింది డబాయించింది దూషించింది కనులెర్రజేసింది. అని నవ్వుతున్నాడు

ముక్కునలుపుకునే ఆమె అడిగింది నీకెవరూ అపర కర్మలు చేయలేదే, నువ్వేలావ్వలా వచ్చా విక్కడికీ? నేను కూడ పెట్టింది, కూచుని తిందామని వచ్చావా? కూచునితింటే కొండలు కరుగుతాయి, జరియు మృతియులేని జనునట్లు ప్రాజ్ఞుండు ధనము విద్యగూర్చవలయు అన్నారు. అని యీసడించింది.

ఇంద్రుడు యీ వివాదం విని నవ్వుతున్నాడు.

చాలా మందికి అపరకర్మలు చేశాగదూ. అన్న తండ్రి అక్కా బావా చెల్లీ మరిదీ తమ్ముడూ తల్లీ, యింకా బంధువులకూ చేశాగదూ. దానితో కొంతభాగం నాకు చెందుతుంది, అందరికీ తిలలా నీళ్లూ యిక్కడికి వచ్చేవరకూ వదుల్తూనే వున్నా అంటున్నాడు.

మన్మధుడు నవ్వుతూ వచ్చాడు,

అపరకర్మలు చేస్తూ, యేనాటివో రిస్టైట్ చేస్తూ పైపై మెరుగులు చూపేవీడే మితక్కువ తినలేదు దేవేంద్రా! సమయం చూసి నెత్తిన చెయ్యి పెట్టేస్తాడు అపరభస్మాసురుడే. అనుభవంమీదే చెపుతున్నా అని అన్నాడు,

నీవూ యెనామెల్ పూసుకొనలేదా? వేదవిహితముగా గానీ, శాస్త్రమునునుసరించిగానీ స్త్రీని తెచ్చుకున్నావా? దానికెవరూ తేరకున్నావా? స్కాట్ ఫ్రీగా పోగలననుకున్నావా? అన్నాడు కటువుగా.

వేదాల్లో పెళ్లిఅనే తంతులేదు పెద్దలతో చెప్పటమే, నేనా పని చేశా మరోమతస్తుల ననుకరిస్తూ నిక్కా ఇమిటేట్ చేశారు, బ్లాక్‌బీడ్స్ మెడచుట్టూ కట్టడం గూడా యిమిటెట్‌చేయటమే, ఆస్త్రీకి యెవరూ లేరనుకోలేదు. చాలా మందివున్నారు గదా వాళ్లేచూసుకుంటారు మనమల్లా డబ్బుపారేస్తూవుండటమే అనుకున్నా అని కదిలిపోతూ విరగబడి నవ్వుతున్నాడు మన్మధుడు

పారేసితివా? అందుకే నీపనిబట్టా. నడ్డిమీదతన్నెదను. తలకాయ వూడబెట్టెదను. పుచ్చెవగలగొట్టెదను గుడ్లుపీకింతును అని మన్మధుని మీదికి వెళ్లాడు,

తెల్లని మబులు మన్మధుని దూరంగా తీసి కెళ్లాయి.

ఇంద్రుడు అపరకర్మల యందాసక్తిగల వానిని చూసి వాడి ఆవేశం చూసి నవ్వాడు.

నువ్వునేవన్నీ యిక్కడ సాధ్యపడవు మబ్బులున్నాయి గదూ కదిలిపోతాయి పంబాళించుకో. అని మందలించాడు

మేముహారీతులము వాడెవరు? వాడికసలు తన ప్రవర తెలుసునా? అని పురిమాడు,

కొద్దిదూరంలోనే వున్న మన్మధుడు నవ్వుతూ అన్నాడు. తెలుసు తెలుసు మేముకౌశికసులము విశ్వామిత్రుడే సప్తరుషులలోకీ గొప్పవాడు ఆవిషయం వసిష్ఠుడే ఒప్పుకున్నాడు,

ఈలోపల ముక్కునలుపుకునే ఆమె, మబ్బులచాటున దాగి చల్లగాజారుకున్నది. చాలాగుట్టు బైటబడేట్టువున్నదని భయపడింది హారీతులకు తట్టతగలేసే అలవాటున్నది, ఘటా శ్రాద్ధాన్నియధా విధిగా పెట్టిస్తాడు.

ఇక్కడ అపరకర్మలు చేసే అవకాశం లేదు పోగరణిగే దాకా కొట్టుకోటానికి వీల్లేదు తినికూచుందామంటే ఆకలీలేదు. నీకీ స్వర్గధామం ఆనంద మెట్లాయిస్తున్నదో తెలియదు దేవ రాజా, నేపోతున్నాను మాది కర్మభూమి నేను కర్మవీరుడను. వాడికీ కర్మలు చేయక్కర్లేదని చెప్పి ఆపివేయించింది. నేనే నా సేకుడువాడు అంటుండగా పెద్దగాలివీచి మబ్బులు చెల్లా చెదరై అతన్ని కిందకి నెట్టినై.

మన్మధుడది చూసి నవ్వాడు.

నన్నెవరేం చేయలేరు నేన దర్శి యెంజాయ్ చేయ గలను బతికివుండగా అనుభవించిన కర్మే యెంజాయ్ చేయ గలిగాను,

ఇంద్రుడు స్నేహితునిలాగా అన్నాడు.

మన్మధా! నీకువినోదం కావాలనిపించి నప్పుడల్లా వచ్చి దర్బారులో కూచో ఇంకా గొప్పవాళ్లొస్తారు. డాన్సుపోగ్రా ముంటుంది అని అదృశ్యమైనాడు. ఆయనతో పాటే స్వర్గధామం అదృశ్యమైంది.

—